TIMES OF VARTHA (23-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/23/2024 6:28 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 23 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 77 | పేజీలు 08 | వెల : 6/-




## కేటీఆర్.. నువ్వో బేవకూఫ్

**నేను, సీఎం రేవంత్ నాటుకోడి తీరైతే.. నువ్వు బాయిలర్ కోడి టైపు : జగ్గారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి.. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. కేటీఆర్ ఒక బేవకూఫ్ అని అన్నారు. కేటీఆర్ సోషల్ మీడియా బ్యాచ్.. దండుపాళ్యం గ్యాంగ్‌లా మారిందంటూ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌ని హౌలా అని మాట్లాడుతుంటే తామెందుకు ఊరుకుంటామని ప్రశ్నించారు. సీఎం ఏది మాట్లాడినా వక్రీకరించే పనిలో కేటీఆర్, హరీశ్ ఉన్నారని విమర్శించారు. "సీఎంను తిట్టుడెందుకు? ఆయన తిడితే కేసులు పెట్టుడెందుకు? రేవంత్‌రెడ్డి కేటీఆర్ లెక్క అయ్యపేరు చెప్పుకొని సీఎం కాలేదు. ఆయనకు ఫుట్‌పాత్ నుంచి తెలుసు. నేను కూడా ఫుట్‌పాత్ నుంచి వచ్చినోడినే. కేటీఆర్‌కు ఇవన్నీ తెలియకుండా కేసీఆర్ నాజూకుగా పెంచిండు. నేను, సీఎం రేవంత్‌రెడ్డి నాటుకోడి తీరైతే.. కేటీఆర్ బాయిలర్ కోడి టైపు" అని జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. దామగుండంలో రేడార్ స్టేషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ శంకుస్థాపన చేయడంపై కేటీఆర్ చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు రాజకీయ జ్ఞానం ఉందో, లేదో కూడా అర్థం కావట్లేదన్నారు. దామగుండాన్నే నేవీ ఎందుకు ఎంచుకుందో కేటీఆర్‌కు తెలుసా? అని ప్రశ్నించారు.

## సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్



5లో..

## ఆదాయం తగ్గుతోంది



- కాంగ్రెస్ నేతల ఆదాయం పెరుగుతోంది
- కొండా సురేఖపై రూ.100 కోట్ల పరువునష్టం:కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"పదేళ్లపాటు బుల్లెట్ వేగంతో.. పరుగులు పెట్టిన తెలంగాణకు అసమర్థ, అవినీతిపాలన శాపంగా మారింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం తగ్గుతోంది. ఆ పార్టీ నాయకుల ఆదాయం మాత్రం అమాంతం పెరుగుతోంది" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తప్పులమీద తప్పులుచేసి తీరా.. తగ్గిన ఆదాయంపై అధ్యయనం కోసం ఇతర రాష్ట్రాలకు బృందాలను పంపించడం.. వారి అజ్ఞానానికి సజీవ సాక్ష్యమని మంగళవారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. పది నెలల పాలనలో అన్ని రంగాలను ఆగం చేశారని, కూల్చివేతల మనస్తత్వంతో రియల్ ఎస్టేట్ కుదేలైందని విమర్శించారు. మరోవైపు.. తన వ్యక్తిత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్న వారిని వదిలిపెట్టేది లేదని, మంత్రి కొండా సురేఖను ఉద్దేశించి కేటీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి నీచమైన ప్రయత్నాలకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రాజకీయ విమర్శల పేరిట నీచమైన వ్యాఖ్యలు చేసేవారికి కొండా సురేఖపై వేసిన రూ.100 కోట్ల పరువునష్టం దావా ఒకగుణపాఠం కావాలని కేటీఆర్ హెచ్చరించారు.

## కాంగ్రెస్‌లో రాజకీయ చిచ్చురేపనున్న ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీ

**రామన్నపేటలో ఆదాని లాజిస్టిక్స్ పార్క్‌డ్రై పోర్ట్ ముసుగులో 365 ఎకరాల సేకరణ**

**దొడ్డి దారిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం, శ్రీకారం..**

**ఫ్యాక్టరీ చట్టం 1948 నిబంధనలకు పాతర, రామన్నపేట గ్రామానికి 500 మీటర్ల లోపే పరిశ్రమ ఏర్పాటు**

**20 గ్రామాల ప్రజల మనుగడకే పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులు**

**తెలంగాణ సాయుధ పోరాటానికి పిడికిలి బిగించిన రామన్నపేట ప్రజలు ఉద్యమిస్తారా.?**

**బాధిత గ్రామాల ప్రజలు సమావేశానికి హాజరు కాకుండా గ్రామ పొలిమేర్లలో త్రవ్విన భారీ కందకాలు**

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి వినతిపత్రం సమర్పణ**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఆదాని అక్రమాలపై పోరాడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఆదాని పెట్టుబడుల కోసం ఎర్ర తివాచివేసి ఆహ్వానించడం పట్ల ప్రజలు వివిధ రకాల ఆలోచిస్తున్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం నల్గొండ వారు మిస్సెస్ అంబుజా సిమెంట్ లిమిటెడ్, ఆదని కార్పెట్ అహ్మదాబాద్ గుజరాత్ వారు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం గ్రామ కేంద్రంలో 1400 రూపాయల భారీ వ్యవంతో ఎంతో అట్టహాసంగా నిర్మించ తలపెట్టిన సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ డ్రాఫ్ట్ ప్రకటన ప్రజాభిప్రాయ సేకరణ కోసం జారీ చేశారు. కాగా గత రెండున్నర సంవత్సరాలుగా ఆదాని కొనుగోలు చేసిన సుమారు 365 ఎకరాలలో ఏ ఏ సర్వే నెంబర్లలో 26. 52 ఎకరాలలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించబోనున్న అన్న విషయాన్ని సూచించకపోవడంతో అతనిష్టానుసారం గత రెండున్నర సంవత్సరాలుగా కొనుగోలు చేసిన భూముల్లో సిమెంట్ ఫ్యాక్టరీ

మిగతా 7లో..

## మీకో దండం.. మీ పార్టీకో దండం

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడి హత్య
- రోడ్డుపై బైటాయించి ఎమ్మెల్సీ నిరసన
- కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో
- పార్టీ నుంచి వెళ్లిపోతానంటూ ఎమ్మెల్సీ ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ నాయకుడు మారు గంగారెడ్డి(58) దారుణ హత్యకు గురయ్యాడు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి.. మంగళవారం ఉదయం గ్రామంలో బైక్‌పై వెళుతుండగా.. గుర్తుతెలియని దుండగులు మొదట కారుతో వెనుక నుంచి ఢ కొట్టి కింద పడగానే కత్తులతో విచక్షణా రహితంగా దాడి చేశారు. తీవ్రగాయాలపాలైన గంగారెడ్డిని.. స్థానికులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంటనే జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి చేరుకొని గంగారెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద తన

మిగతా 7లో..

## భూ సమస్యలకు త్వరలో పరిష్కారం

- ఎన్ఐసీకి ధరణి.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- 25న బదలాయింపుపై ఆయా సంస్థలతో సమావేశం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్(ఎన్ఐసీ)కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంగళవారం జీవో 107 జారీ చేశారు. ఇప్పటి వరకు టెర్రాసిస్ సంస్థ నిర్వహిస్తున్న ధరణి పోర్టల్ బాధ్యతలను. మూడేండ్ల పాటు నిర్వహణకు ఎన్ఐసీతో ఒప్పందం చేసుకున్నట్టు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పొడిగించనున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను ఎన్ఐసీకి బదలాయించేందుకు నవంబరు 30వ తేదీ వరకు టెర్రాసిస్ సిబ్బంది ఎన్ఐసీకి సహకరించనున్నారు. అప్పటి వరకు సాంకేతికంగా పూర్తి స్థాయిలో బదలాయింపు కాకుంటే మరో నెల పాటు సదరు సంస్థే సహకరించనుందని ఉత్తర్వులో పేర్కొన్నారు.

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
23-10-2024


## ఘనంగా కొమరం భీమ్ జయంతి

టైమ్స్ అఫ్ వార్త -మాక్లూర్



కొమరం భీమ్ జయంతిని మాక్లూర్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మాణిక్ బండార్ గ్రామంలో ఆదివాసి నాకే పోడు మండల ప్రధాన కార్యదర్శి ఆకుల రవి, కొమరం భీమ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జల్, జంగల్,జమీన్, అనే నినాదంతో,గిరిజన సమాజం కోసం పోరాడిన యోదాది యోధుడని అన్నారు.గిరిజనసమాజంకసం పోరాడిన మహానీయుడని, స్వయం పాలన కోసం పోరాడిన తెలుగుబిడ్డ, హైదరాబాద్ విముక్తి కోసం నిజాం రాజులను ఎదురించిపోరాడిన మహాధైర్యాశాలి అని అన్నారు.నిజాం సర్కార్ పై భికరంగా పోరాడిన,గొండు బొబ్బిలి అని, గొరిల్ల తరహా పోరాటాలకు ఆదివాసిలను సిద్ధం చేసి, నిజాంకు కంటిమీద కునుకు కేకుండా చేసిన మహానీడని అన్నారు. కార్యక్రమంలో ఆకులరవితోపాటు, రాస సాయిలు, మంకచిప్ప భూపతి, లక్ష్మన్, రాము, మహేష్,సందీప్,లక్ష్మన్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై దాన్యాన్ని అరపెడితే కఠినచర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



రోడ్లపై ధాన్యాన్ని ఆరబెడితే కఠిన చర్యలు చేపడుతామని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు.మాక్లూర్ మండల వేణుకిషన్ తాండవద్ద, నిజామాబాద్ నుండి నందిపేట్ వెళ్లె రోడ్డుపై, రైతులు వరి దాన్యాన్ని ఆరపోశారు. దీనిని గమనించిన మాక్లూర్ ఎస్ ఐ రైతులతో మాట్లాడి, పలు సూచనలు చేశారు.రోడ్లపై వరి దాన్యాన్ని అరబెట్టటంవల్ల రాత్రిపూట వడ్లకుప్పలు సరిగా కనిపించక, ద్విచక్రవాహన దారులు ప్రమాదాలవల్ల మరణించిన సంఘటనలు యున్నాయని తెలియజేశారు.రోడ్లపై వడ్లను ఆరపోయటంవలన రోడ్లవెడల్పు తగ్గి, వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బంది ఏర్పడి,రోడ్డుప్రమాదాలు సభవిస్తున్నాయని, రైతులకు తెలియజేశారు. రోడ్ల పై దాన్యం ఆరపెట్టి, రోడ్డుప్రమాదలకు కారణమైతే, దాన్యం ఆరాబోసిన రైతులపై కఠినచర్యలు చేపడుతామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలియజేశారు.

## అర్బన్ నియోజకవర్గం అభివృద్దే నా లక్ష్యం





ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి తన లక్ష్యం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా పలు డివిజన్లో సిసి రోడ్ల నిర్మాణానికి నగర మేయర్ నీతు కిరణ్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చే శ్రద్ధ జిల్లా అభివృద్ధి పై లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ఆ పార్టీ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుంది తప్ప నియోజకవర్గం సమస్యలు గాలికి వదిలేసారని అన్నారు. తన నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యంగా పని చేస్తానని, అవసరమైతే ప్రజల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్ర, కిషోర్, 34వ డివిజన్ కార్పొరేటర్ బూరుగుపల్లి కల్పన, మల్లేష్ 37వ డివిజన్ కార్పొరేటర్ ఉమారాణి, ముత్యాలు, 39వ డివిజన్ కార్పొరేటర్ నీచంగ్ లత, కృష్ణ, డివిజన్ బీజేపీ నాయకులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మనశ్శాంతి పొందాలంటే క్రీడలు ఎంతో అవసరం



ఇంచార్జి సీపీ సింధుశర్మ

### ఎస్సిటిపిసిల స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన ఇంచార్జ్ సీపీ

టైమ్స్ అఫ్ వార్త - ఎడపల్లి

విధి నిర్వహణలో భాగంగా పోలీస్ సిబ్బంది ఎన్నోరకాల ఒత్తిడిలు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాంటి ఒత్తిడిలను ఎదుర్కొని మనశ్శాంతి పొందాలంటే ప్రతీ ఒక్కరికి క్రీడలు ఎంతో అవసరమని నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సిహెచ్ సింధుశర్మ పేర్కొన్నారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాన్కంపేట్ గ్రామశివారులో గల నిజామాబాద్ కమీషనరేటు పోలీస్ శిక్షణ కేంద్రంలో స్టయిపాండరీ క్యాడెటు ట్రేయిని కానిస్టేబుల్స్ కు 9 నెలల శిక్షణ కాలంలో భాగంగా స్పోర్ట్స్ మీట్ 2024 కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ సీపీ సిహెచ్ సింధుశర్మ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఇంచార్జ్ సీపీ ట్రైనీ పోలీసుల పరేడ్ గౌరవ వందనం స్వీకరించి, పతాకావిష్కరణ చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శాంతి పావురాలను ఎగురవేసి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నో ఒత్తిడిలతో కూడుకొన్న పోలీస్ విభాగంలో విధినిర్వహణలో క్రీడలు అనేవి ఎంతో అవసరమైనవని, విధినిర్వహణలో మనం



అందరం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని , మనకు ఎన్నో రకాల ఒత్తిడులు వస్తాయని వాటి నుండి మనఃశ్శాంతి పొందాలంటే క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. అలాంటి ఒత్తిడిని దూరం చేసే క్రీడల కోసం ప్రతీఒక్కరు కొంత సమయం కేటాయించాలని సూచించారు. సిటిసి లో శిక్షణ పొందుతున్న సిబ్బందిలో ఎంతో మంది మంచి మంచి క్రీడాకారులు ఉన్నారని, వారు ఇంకా మంచి నైపుణ్యత కనబర్చి జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఈ సిటిసి లో సైబరాబాద్ నుండి వచ్చిన 250 మంది కానిస్టేబుల్స్ ట్రెయినింగ్ తీసుకుంటున్నారని కావున అందరి దృష్టి సైబరాబాద్ మీద ఉంటుందని, ఈ 9 నెలల శిక్షణ కాలంలో మంచి క్రమశిక్షణతో కూడిన ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి క్రీడల పట్ల ఆసక్తి, శ్రద్ధ ఉంటుందో అలాంటి వాటిలో నైపుణ్యత సాధించి వాటిలో ముందంజలో ఉండడానికి కృషి చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరికి వారి వారి జీవన శైలీలో ఎన్నోరకాల మార్పులు వచ్చాయని, వారి ఆహరపు అలవాట్లలో కూడా ఎన్నోరకాల మార్పులు వచ్చాయని ప్రతీ ఒక్కరు ఆరోగ్యమే మహాభాగ్యం అనేది గుర్తుంచుకోవాలన్నారు. పోలీస్ వృత్తి, వ్యవస్థ అనేది ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించాల్సి వస్తుందని, ఈ టీమ్ వర్క్ అనేది ముఖ్యంగా ఈ క్రీడల వలన వస్తుందని తెలిపారు.



### గెలుపు కోసం పోరాడుతూ ఉండాలి

సిటిసి ప్రిన్సిపాల్, కోటేశ్వర రావు క్రీడలలో గెలుపు ఓటములు అనేవి ప్రతీ క్రీడాకారుడు సమానంగా స్వీకరించాలని, ప్రతీ ఒక్కరూ గెలుపుకోసం పోరాడుతునే ఉండాలని సిటిసి ప్రిన్సిపాల్, అదనపు పోలీస్ కమీషనర్ బి కోటేశ్వర రావు పేర్కొన్నారు.విధినిర్వహణలో ప్రతీ ఒక్కరికి మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని, క్రీడల వలన క్రమశిక్షణ, పనిలో అంకితాభావంతో ఉండం, విజయం కోసం కృషి మొదలగునవి నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి నుండి వచ్చిన క్రీడాకారులకు మన నిజామాబాద్ లో కోచింగ్ క్యాంప్ నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. క్రీడాకారులు ఈ క్యాంప్ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడంజరిగిందన్నారు. క్రీడాకారులకు రెండు రోజుల పాటు ఈ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి (ఎల్ అండ్ ఓ ), బస్వారెడ్డి, సిటిసి ఏసీపీ (వైస్ ప్రిన్సిపాల్ ) మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ఎస్ శ్రీనివాస్ రావ్, ఎఆర్ ఏసీపీ నాగయ్య, బోధన్ ఏసీపీ పి శ్రీనివాస్, సిఐ శివరాం, ఆర్ఐ శ్రీపాల్ తో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదూల సంక్షేమం కోసం కృషి



కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పట్ట భద్రుల ఎం ఎల్ సి ఎన్నికల సందర్భంగా కరీం నగర్ మాజీ మేయర్ న్యాయవాది రవింధర్ సింగ్ నిజామాబాద్ బార్ అసోసియేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి ఆయన మాట్లాడుతూ రాబోయే నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను పోటీ చేయనున్నట్లు తెలిపారు. న్యాయవాదుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని న్యాయవాదుల సంక్షేమం కొరకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు కోసం కృషి తోపాటునిరుద్యోగ నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి చేస్తానని పేర్కొన్నారు. తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, సీనియర్ న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్, బండారి కృష్ణ ఆనంద్, ఆర్. జగదీశ్వర్ రావు, పిడుగు రవిరాజ్, పడగల వెంకటేశ్వర్, చింతకుంట సాయి రెడ్డి, మధుసూదన్ రావు, రత్నాకర్ రెడ్డి, మంజీత్ సింగ్, బండారు నరసయ్య, డేవిడ్, మాణిక్ రాజ్, ఆశా నారాయణ, భానుచందర్, విశ్వక్ సేన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలను రాజకీయాలకతీతంగా వేయాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఇందిరమ్మ కమిటీలను రాజకీయాలకతీతంగా ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల పరిధిలో సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వత్సవాయి జానకి రాముడు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులను గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయటం ద్వారా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కమిటీల ద్వారానే ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ కమిటీ లబ్ధిదారులను రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీ ని కూడా రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేస్తే లబ్ధిదారుల ఎంపిక కూడా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపికలో పక్షపాతం లేకుండా కమిటీ ఎంపిక చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులకు అన్యాయం జరిగిన అనార్హులకు న్యాయం జరిగిన తమ పార్టీ ఆందోళనకు వెనకాడదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లాగా జండా పట్టుకున్న వారికి ఇల్లు ఇస్తమని నిరుపేదలకు అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలని ఆ తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా అందించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ స్పష్టంగా హామీ ఇచ్చిందని ఆ హామీ పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు, మదుపల్లి గోపాల్ రావు పాల్గొన్నారు.

## ప్రమాదకర గుంతను త్వరగా పూడ్చివేయాలి

యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో ఏర్పడిన ప్రమాదకరమైన నూతన గుంతలను వెంటనే పూజ చేయాలని యు ఎస్ ఎఫ్ ఐ నగర కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో 10వ డివిజన్ లో మంచినీటి సరఫరా పైప్ లైన్లలో లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతుందని, దానిని మరమ్మత్తు చేయించడం కోసమని మున్సిపల్ శాఖ వారు నీరు లీకేజీ ఎక్కడ ఉందో అక్కడ గత ఐదు రోజుల క్రితం పైప్ లైన్ సరి చేయడం కోసమని ఒక పెద్ద (5 ఫెట్స్ పైనే) గుంత తీయడంతో అది పూర్తిగా ప్రమాదకరంగా మారిందన్నారు. అయితే ఆ మంచినీటి సరఫరా పైపులైను మరమ్మత్తును చేయడం కోసం ఇతర ప్రాంతం నుంచి పరికరాలను టెక్నీషియన్ ను తీసుకుని వస్తున్నామని, గత మూడు రోజుల నుంచి సంబంధిత అధికారులు చెబుతూ వస్తున్నారు అని అన్నారు. అయితే గత ఆరు రోజుల నుంచి మంచినీటి సరఫరా లేక అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయితే నామ మాత్ర వాటర్ ట్యాంకీలను ఆ డివిజన్లో పంపిస్తున్నప్పటికీ అవి అక్కడున్న ప్రజల నిత్య అవసరాలకు ఏమాత్రం సరిపోక ఒకరినొకరు గొడవలు పడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అదే కాకుండా ఈ గుంత తీసిన ప్రదేశంలోనే ఒక ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ ఉర్దూ మీడియం స్కూలు, ఒక ప్రైవేటు స్కూలు కూడా ఉన్నదని, చిన్న పిల్లలకు తెలియక అందులో పడితే ఎవరు బాధ్యులని అన్నారు. అలాగే గతంలో నాగారం ప్రాంతంలోనే మొరం కొరకు తీసిన గుంతలో పడి ఇద్దరు చిన్నపిల్లలు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని, ఇప్పుడు ఈ గుంత ఈ ప్రదేశంలో ప్రమాదకరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి వీలైనంత త్వరగా టెక్నీషియన్ ని తీసుకువచ్చి ఆ మరమ్మత్తును పూర్తి చేసి గుంతను పూడ్చాలని డిమాండ్ చేశారు.



## కూలిపోయిన సెప్త్రాలను, కల్వర్టులను పరిశీలించిన పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి ఈ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి చొప్పకట్లపాలెం వరకు వెళ్లే ఐదు కోట్ల పైగా విలువచేసే రోడ్డు పనులపై అక్కడక్కడ కూలినటువంటి సెప్త్రాలను, కలవర్టును పంచాయతీరాజ్ ఈ ఈ. వెంకటరెడ్డి, డి ఈ కుతంబాక శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు అక్కడ ఉన్న రైతులు కల్వర్టులు కూలిపోవడం వలన రైతులకు చాలా ఇబ్బందులు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు .అదేవిధంగా వర్షాలు అధికమైనప్పుడు అలుగు దగ్గర పడుతున్న ఇబ్బందిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రైతులు అధికారుల దృష్టికి తీసుకొని రాగా అధికారులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ రైతులు అంబటి శాంతయ్య, అంబటి వెంకటి ,నెల్లూరి రమేష్ , అంబటి సైదేశ్వర రావు, ఎల్లంపల్లి అప్పారావు, తురకవెంకన్న , బైరు వెంకటేశ్వర్లు, అనగాని మంగయ్య, కందిమల్ల వీరబాబు కాంట్రాక్టర్లుఅశోక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
23-10-2024



# ఇళ్ళు లేని పేద ప్రజలను మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుంది

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అని 10 సంవత్సరాలు యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసి ఒక్క ఇల్లు కూడ పేదోనికి ఇవ్వని ఘనత గత బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కె దక్కుతుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అలాంటి పాలన వొద్దని తెలంగాణ ప్రజలు మార్పు కావాలని కాంగ్రెస్ 6 గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, వందల హామీలను చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెడితే.. 100 రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలు 10 నెలలు గడుస్తున్న ఇచ్చిన గ్యారంటీలకు దిక్కు లేదన్నారు. పోయినోడు డబుల్ బెడ్ రూమ్ అని మోసం చేస్తే వచ్చినోడు ఇందిరమ్మ ఇండ్లు అంటు తెలంగాణ ప్రజలను మోసం చేస్తుండని మండిపడ్డారు. నిజామాబాదు అర్బన్ లో ఎప్పుడో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినాయని అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు దేవుడు ఎరుగు కనీసం కట్టిన ఇళ్ళైన బాగు చేసి అర్హులైన వారికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని పక్షంలో అర్హులైన వారందరి తో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతాం అని హెచ్చరించారు. పొంగులేటి మాటలు పాల మీద పొంగులాగే ఉన్నాయని ఏద్దేవా చేసారు. కొద్ది రోజుల కింద నిజామాబాదు వచ్చి దసరా లోపు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాము అన్నారు, ఇప్పుడు నెల ఆఖారికి 3500 నుంచి 4 వేలు ఇస్తాము అంటున్నారని, వచ్చే నెల డిసెంబర్ 9 సోనియమ్మ జన్మదినానికి అంటారేమో అని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ నాయకులు సోనియమ్మ జన్మ దినం అని తెలంగాణకు పెద్ద బలి దినంగా మార్చేలా ఉన్నారని అన్నారు. రేవంత్ ఆనాడే చెప్పిండు సోనియామ్మ తెలంగాణ బలి దేవత అని అన్నారు. తెలంగాణాలో రైతన్నలు తలలు పట్టుకునే పరిస్థితి ఉందని, రైతన్నలను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ, 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో అని, రైతు భరోసా గ్యారంటీ కింద రైతులకు, రైతు కూలీలకు 15వేలు, 12 వేలు అని పంట బోనస్ అని అన్ని బోగస్ మాటలు చెప్పి ఇప్పటికి వాటి ఊసే లేదని అన్నారు. వాన కాలం పంట వేసిన రైతన్నలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మంత్రులు మాట్లాడితే గత ప్రభుత్వం అప్పుల కుప్ప చేసింది చిప్ప చేతికి ఇచ్చింది అంటున్నారని, మరి ఈ విషయం ఎన్నికల్లో హామీలు ఇచ్చేముందు సోయి లేదా, అమలు కానీ హామీలు ఇచ్చి యావత్ తెలంగాణ ప్రజలను ఎందుకు మోసం చేసారని ప్రశ్నించారు. అబద్దపు డోకా మాటలు చెప్పడంలో కెసిఆర్, కాంగ్రెస్ నాయకులు దొందు దొందే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాదు కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం పై ఉన్న శ్రద్ద జిల్లా అభివృద్ధిపై లేదని ఏద్దేవా చేసారు.

### ఈ సందర్భంగా పలు డిమాండ్లు చేశారు

నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ మరమత్తుకు వెంటనే నిధులు కేటాయించాలని, అర్హులైన వారి జాబితా ప్రజాక్షేత్రంలో ఎంపిక చేసి వారికీ ఇళ్లను ఇవ్వాలని, ఈ నెల ఆఖరులో ఇస్తానంటున్నా 4 వేల ఇందిరమ్మ ఇళ్లకు కూడా నిధులు వెంటనే విడుదల చేయాలని, అభ్యర్థుల ఎంపిక కమిటీలో కాంగ్రెస్ నాయకులను పెట్టుకొని మి కార్యకర్తలకు ఇస్తాము అంటే మేము ఊరుకోమని, నిజమైన అర్హులైన పేదలకు ఇల్లు అందించాలని డిమాండ్ చేసారు. ఇకపోతే రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఎకరానికి 15 వేలు, రైతులకు, రైతు కూలీలకు 15 వేలు, 12 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. రైతు రుణమాఫీ కూడా తూ తూ మంత్రాంగా చేసి గొప్పలు కొడుతున్నారని, ఇంకా రుణమాఫీ కానీ రైతన్నలు ఎదురు చూస్తున్నారని, మీరు చేస్తానన్నా 2 లక్షల రుణమాఫీ హామీ నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం మాదిరి మాయ మాటలు, కళ్ళబొల్లి కబుర్లు చెప్పి కాలం గడుపుతాం అంటే సాహించేది లేదని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం అని కెసిఆర్ కు పట్టిన గతే నీకు పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, నాగోల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ముప్కాల్ మండలంలోని అన్ని పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న డిఏలు వెంటనే విడుదల చేయాలని, అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా లోని అన్ని మండల అన్ని ఈరోజు పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సుమారు 500 పాఠశాల లలో నీరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 33 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా బాద్యులు, ఉపాధ్యాయులు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఐయోడైజ్డ్ ఉప్పు వాడకంపై విద్యార్థులకు అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఐయోడైజ్డ్ ఉప్పు వాడకం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాక్లూర్ మండలం చిన్న పూర్ పాఠశాల విద్యార్థులకు, ఆ పాఠశాల ప్రధానోధ్యాయులు రాజేందర్ మరియు ఏఎన్ఎం సుజాత అయోడైజ్డ్ లావణం వాడకంపై తగు సూచనలు చేశారు.

# ఎంబీబీఎస్ ఈఎన్టీలో లావణ్యకు గోల్డ్ మెడల్

## అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం





ఎంబీబీఎస్ ఈఎన్టీలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రి కి చెందిన లావణ్య గోల్డ్ మెడల్ సాధించింది. నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ 4వ సంవత్సరం చదువుతున్న ఎన్. లావణ్య ఫిబ్రవరి 2024లో జరిగిన పరీక్షలో తెలంగాణ కేఎన్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్లో ఈఎన్టీ సబ్జెక్టులో మొదటి స్థానాన్ని సాధించి గోల్డ్ మెడల్ అందుకుంది. హైదరాబాద్లో జరిగిన సౌత్ జోన్ ఏ ఓ ఐ (ఈ ఎన్ టీ) సదస్సులో ఆమెకు మెడల్ బహుకరించారు. తెలంగాణ రాష్ట్రం లోనే మొదటిసారిగా ఈ గోల్డ్ మెడల్ జిజిహెచ్ విద్యార్థినికి రావడం గర్వంగా ఉందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పతిమ రాజ్ అన్నారు. ఇందులో డాక్టర్ హరీష్ స్వామి, ఇంఛార్జ్ విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ కాత్యాయిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

# చోరికి యత్నించిన యువకులను పట్టుకొన్న గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఓ ఇంట్లో చోరీ చేసేందుకు వచ్చిన ఇద్దరు యువకులను కాలనీ వాసులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన ఎడపల్లి మండలంలోని జన్కంపేట్ గ్రామంలో మంగళవారం చోటుచేసు కొంది...పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి ఇంట్లో చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్న అదే గ్రామానికి చెందిన ఎంబ సునీల్, అనపర్తి రవి అనే ఇద్దరు యువకులను కాలనీ వాసులు పట్టుకొన్నారు. సంతోష్ స్థానికంగా లేకపోవడంతో అతని ఇంట్లో ఇద్దరు యువకులు చోరికి పాల్పడుతున్నట్లు గమనించి ఇద్దరినీ పట్టుకొని ఎడపల్లి పోలీసులకు ఇంటి యజమాని సంతోష్ కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని ఇంటి యజమాని సంతోష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు

# ఏఐటీయూసీలో చేరిన డాటా ఎంట్రీ ఆపరేటర్లు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని సివిల్ సప్లై కార్పొరేషన్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏఐటీయూసీలో చేరారు. వీరికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య నాయకులు పి సుధాకర్, పి. హనుమాన్లు, ఎన్. దేవేందర్ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ఔట్సోర్సింగ్ పద్ధతిన వీరిని నియామకం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆపరేటర్లకు కేటాయించిన జీవో ప్రకారం వేతనాలను చెల్లించకుండా తక్కువ వేతనాలతో పనిచేయించుకోవటం అంటే శ్రమ దోపిడీకి పాల్పడటం తప్ప మరొకటి కాదన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను హమాలీ, స్వీపర్ కార్మికుల మాదిరి సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారానే వేతనాలు చెల్లించి ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏఐటీయూసీలో చేరిన వారిలో కే. పవన్, ఎం. డి. నజీర్ అహ్మద్, బి. సునీల్, టి. సందీప్, పి. గోపి, ఎం. దేవ్ సింగ్, జి. హరికృష్ణ, కె. లక్ష్మణ్ ఉద్యోగులు ఏఐటీయూసీ లో చేరిన వారిలో ఉన్నారు.

# చదరంగంలో దూసుకుపోతున్న గిరిజన ఆణిముత్యం పల్లవి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదంటూ నిరూపిస్తుంది ఒక పేద గిరిజన విద్యార్థిని... ఎర్రిపాలెం మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన బానోతు శ్రీనివాసరావు కుమార్తె బానోతు పల్లవి చదువుతోపాటు తనకి ఇష్టమైన చదరంగం ఆటలో దూసుకుపోతుంది.. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన చదరంగం క్రీడా పోటీల్లో పాల్గొని 1403 రేటింగ్ తో తన సత్తా చాటుకుంది. ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తే క్రీడల్లో మరింత రాణిస్తానని పల్లవి పేర్కొంటుంది.

# అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

## పి ఆర్ టి యు యలమద్ది వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త-ఖమ్మం




పి ఆర్ టి యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయుల అవగాహన సదస్సులో జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన పిఆర్టియు నూతన భవనంలో ఖమ్మం పరిసర ప్రాంత మండలాల నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ మేటర్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తుల మన్ననలు పొందండి. సర్వీస్ మేటర్స్ ,లీవ్ రూల్స్, పాఠశాలలో నిర్వహించే వివిధ రికార్డులు,సర్వీస్ రిజిస్టర్ నిర్వహణ, పాఠశాలలో ఉపయోగించే వివిద యాప్స్ వినియోగం పై ఏం .పాపారావు, జి .విజయ్ అమృత్ కుమార్ ,టి. రత్నకుమార్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయులు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల మన్ననలు పొంది తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధు లక్ష్మణరావు, విజయ్ అమృత్ కుమార్, కే శేఖర్ రావు, కే సైదయ్య, రెబ్బ శ్వాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం




టైమ్స్ ఆఫ్ వార్త-ఖమ్మం

జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బాలాజీనగర్ లను సందర్శించినారు. సమ్మేటివ్ పరిక్షా నిర్వహణను పరిశీలించారు. పరిక్ష ముగిసిన విద్యార్థులను విషయోపాధ్యాయుని పర్యవేక్షణలో తదుపరి పరీక్షకు సన్నద్ధం చేయవలెనని కొరినారు. పరీక్ష పత్రములను నిర్దేశించిన గడువులోపు మూల్యాంకనం చేసి ఫలితములను సిబ్బంది సమావేశము నిర్వహించుకొని విశ్లేషించ వలసినదిగా ఆదేశించారు. పరీక్షలో ప్రదర్శన ఆధారముగా ఉపాధ్యాయుని మద్దతు అవసరమైన విద్యార్థులను గుర్తించి వారికొరకై పాఠశాల స్థాయిలో కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయవలిసినదిగా సూచించారు. 10వ తరగతి విద్యార్థుల స్థాయిని పరిశీలించి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమగుటకు పలు సూచనలు చేసినారు. ప్రాథమిక పాఠశాల యందు 5 వతరగతి విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్ష సమాధాన పత్రములను పరిశీలించి విద్యార్థులు రాసిన సమాధాన ములను చర్చించినారు.విద్యార్థులకు వడ్డించబడుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి రుచి చూసినారు. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు అజిత, జయలలిత ఇరు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండలంలో పలు గ్రామాలలో ఐకెపి కేంద్రాల ఓపెనింగ్

టైమ్స్ అఫ్ వార్తలి-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు ప్రారంభించారు. బండ రామారం, మంచ తండా, రామన్నగూడెం, వెంపటి, గొట్టిపర్తి, తుంగతుర్తి, తూర్పు గూడెం, గ్రామాలలో ఐ.కె.పి.కేంద్రాలను ప్రారంభించారు. క్వింటాకు ఏ గ్రేడ్ 2320 రూపాయలు, సాధారణ రకం 2300 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దయానందం, ఏ ఈ ఓ మహిత, ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఐకెపి నిర్వాహకులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
23-10-2024


## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ ఉపాధ్యాయులు ఫిరోజి బదిలీ పై వెళ్లారు,వారిని పిల్లలు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ మాట్లాడుతూ నేను ఈ పాఠశాలకు వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది నేను మొదట ఈ పాఠశాలకు వచ్చినప్పుడు పిల్లల సంఖ్య 20 ఉండేది మేము వచ్చాక గ్రామంలో వీధి వీధి తిరిగి తల్లిదండ్రులతో మాట్లాడి బ్రతిమాలి వారికి భరోసా ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదువు పిస్తే మీ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని చెప్పి 20 ఉన్న సంఖ్యను 53 వరకు తీసుకెళ్లాం పిల్లలు కూడా మాకు సహకరించి చాలా బాగా చదువుకొని అందులో 12 మంది గురుకులంలో సీటు సంపాదించుకున్నారు.అందుకు మేము చాలా గర్వపడ్డం ఇక్కడ పిల్లలు కూడా మా సొంత పిల్లల్లాగా మాతో కలిసిమెలిసి ఉండేవారు వారిని వదిలిపెట్టి వెళ్లాలంటే మాకు ఇష్టం లేదు అని కన్నీళ్లు కారుచుకున్నారు. గ్రామ పెద్దలు కూడా మాకు అన్ని రంగాల్లో సహకరించారు అని అన్నారు ఉపాధ్యాయులు ఫిరోజి మాట్లాడుతూ ఈ బడిని విడిచి వెళ్లడం మాకు రాత్రిపూట నిద్ర కూడా పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను వదిలేసి వెళ్లాలంటే చాలా బాధాకరంగా ఉంది అని కన్నీళ్లు కార్చారు. వీరి స్థానంలోకి నూతనంగా డీఎస్సీ ఫలితాలలో ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మి, ఉపాధ్యాయులుగా నాగు, బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మా ఊరికి వచ్చి మా స్కూలు బాగోగులు చూసుకొని మాలో ఒకరిగా కలిసిపోయిన ఈ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని బాధతో కన్నీళ్లు కార్చుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వార్త రిపోర్టర్ అబ్బగాని వేణు,సేవ యూత్ క్లబ్ అధ్యక్షులు పంజాల ప్రవీణ్,గుండ గాని సోమయ్య, వీరబోయిన అంజి, పోలెపాక సుదర్శన్,గ్రామ మల్టీపర్పస్ వర్కర్స్ అక్కినపల్లి మల్లేష్, పంజాల హరీష్, పోలెపాక ముత్తయ్య,పోలెపాక నగేష్,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



అడవి బిడ్డల హక్కుల కోసం పిడికిలెత్తిన వీరుడు,నిజాం గుండెల్లో భయం పుట్టించిన సాయుధ విప్లవకారుడు,'జల్ జంగల్ జమీన్' అంటూ నినదించిన ధీరుడు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రాణత్యాగం చేసిన గిరిజన నాయకుడు కొమురం భీం జయంతి సందర్భంగా బాన్సువాడ గ్రామీణ మండలం హన్మాజీపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు .అనంతరం బోర్లం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో హన్మాజీపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో బాన్సువాడ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు,ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## తాడుకోలు గ్రామంలో మాలల ఆత్మ గౌరవ సభ గోడ ప్రతుల ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం తాడ్కోల్ లో మంగళవారం మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా మాల పొలిటికల్ జేఏసీ ఇంచార్జ్ గైని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27ఆదివారంరోజునవాగర్కర్నూల్ లో వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న మాలల ఆత్మ గౌరవ సభ జరుగుతున్నందున మాలలు అందరు హాజరై విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సందుల గంగారాం, అయ్యాల సంతోష్, బంగారు మైసయ్య, దత్తు, పండరి, సాయి కుమార్, రాజు, సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## 24న బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అధ్యాపక తల్లిదండ్రుల సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈనెల 24న గురువారంరోజు ఉదయం 11 గంటలకు విద్యార్థినుల "అధ్యాపక తల్లిదండ్రుల సమావేశం" పి టి ఏం నిర్వహించబోతున్నామని కళాశాల ప్రిన్సిపాల్ అసద్ ఫారూఖ్ తెలిపారు. విద్యార్థినుల తల్లిదండ్రులు సమావేశానికి హాజరై కళాశాలలో విద్యార్థినుల చదువు , హాజరు , సిలబస్, నడవడిక , క్రమశిక్షణ, తదితర విషయాలను తెలుసుకోగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పట్టణంలో 36 కోట్లతో అభివృద్ధి పనులు

### మాట తప్పని ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

### బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పాలకవర్గం లేని పట్టణ మున్సిపాలిటీ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా 36 కోట్లతో పనులు చేపట్టిన ఘనత చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికే సాధ్యమైందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం యాదవ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఇందూ గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల ఆనతి కాలంలో చెన్నూరు నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సైతం వివేక వెంకటస్వామి అని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులు అభివృద్ధి నోచుకోక, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు హామీలు ఇచ్చి, గెలిచిన వెంటనే అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించి, నిధులు మంజూరు చేసి, ఇటీవలే మూడు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శ్రీకారం చుట్టాడన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేనటువంటి కొన్ని రాజకీయ పార్టీల నేతలు ఎమ్మెల్యేపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాకా కుటుంబం రాజకీయాల్లోకి వచ్చింది కాసుల దండుకోవడం కోసం కాదని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం కోసమే అని స్పష్టం చేశారు. దేశ ప్రజల గుండెల్లో మహానేతగా నిలిచినటువంటి నాయకుడు దివంగత కాకా వెంకటస్వామి అని, ఆయనను ఆదర్శంగా తీసుకున్నటువంటి ఆయన తనయుడు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మనవడు పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ లు కాకా స్థాపించినటువంటి విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తో ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా మారుమూల మండలాలలో, గ్రామాలలో, పట్టణాలలో విద్యా వైద్యభివృద్ధికి కృషి చేస్తున్నాడని, వందలాది కోట్ల రూపాయలు వెచ్చించి, తాగునీరు అవసరాల కోసం బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం, పాఠశాల విద్యార్థులకు బెంచీలు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నారని, ఉపాధ్యాయుల కొరత ఉన్నటువంటి పాఠశాలల్లో ట్రస్టు ద్వారా ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి, వేతనాలు సైతం చెల్లిస్తున్నారని వివరించారు. చెన్నూరు నియోజకవర్గానికి మహర్దశ వచ్చిందని, త్వరలోనే రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నియోజకవర్గం ఉండబోతుందని ధీమా వ్యక్తంచేశారు. అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ సైతం అభివృద్ధిలో అగ్ర భాగాన ఉండనుందని జ్యోస్యం చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల సమస్యల తోపాటు సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలను పార్లమెంట్లో ప్రధానంగా ప్రస్తావించినటువంటి ఏకైక ఎంపీ గడ్డం వంశీకృష్ణ అని తెలిపారు. అటు తాతకు తగ్గ మనవడిగా ఇటు తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజలలో మమేకమై, ప్రజల్లో ఒకడిగా పని చేస్తున్నటువంటి ఎంపీ ఎవరైనా ఉన్నారంటే అది పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అని వెల్లడించారు. పైరవీలకు తావు లేకుండా ప్రజల నుండి నేరుగా స్వయంగా సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించడంలో తండ్రి తనయులు ఎవరికి వారే సాటి అని కొనియాడారు. రాష్ట్రప్రభుత్వం సైతం తమ ఎమ్మెల్యే చేస్తున్నటువంటి ప్రజాహిత సేవలను దృష్టిలో పెట్టుకొని అత్యున్నత పదవి సైతం ఇచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. పది నెలల కాలంలో 500 కోట్లు తీసుకువచ్చిన నేత ఎమ్మెల్యే వివేక్ సేవలను ప్రజలు ఎంతగానో అభిమానిస్తున్నారని, ఆరాదిస్తున్నారని తెలిపారు. ఇలాంటి నాయకులు రాజకీయాలలో చాలా అరుదుగా ఉంటారన్నారు. అటు ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజాహిత కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ, పార్టీ పటిష్టత కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు నిత్య కార్యకర్తల పనిచేస్తున్నారని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎవరైనా తమ నాయకున్ని విమర్శిస్తే ఊరుకునే పరిస్థితులు ఉండబోవమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెత్తుల నరేష్, బోయిని జగదీష్, కోట రాజయ్య, చిర్ర రాకేష్, చిప్ప సత్యనారాయణ, బొలిశెట్టి వేణు, సెల్పూరి మల్లయ్య, సిరికొండ శంకరయ్య, మారం శంకర్, మేషినేని ప్రణయ్, కీర్తి తిరుపతి, సూరం సత్యనారాయణ, వీరాచారి, పెద్ద రాజన్న, కోరుట్ల రమేష్, మహమ్మద్ ఇబ్రహీం, మాచర్ల గోపి, కత్తెర్ల ఐలయ్య, మాదాసు ప్రసాద్ లు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలు, పిఆర్సిని అమలుచేయాలని ఉపాధ్యాయుల నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంతో పాటు బరంగేడిగి, దామరంచ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు శోభన్ బాబు, బీర్కూర్ మండల అధ్యక్షుడు గాజుల సంతు లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే ఇవ్వాలని, అలాగే పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ బిల్లు వెంటనే చెల్లింపు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్ సంజీవరెడ్డి,దశరథ్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్‌కు అభినందనలు తెలిపిన శబరిమలై పాదయాత్ర గురు స్వామి గురు వినయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

లి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి సన్మానం చేసి కంగ్రాట్యులేషన్స్ చెప్పడంజరిగింది.అదేవిధంగా నాకు అమెరికా నుండి విజయవంతంగా యాత్ర చేసుకొని వచ్చినందుకు బుడిమి మాజీ చైర్మన్ గారు పీట్ల శ్రీధర్, చైర్మన్ కృష్ణారెడ్డి పార్టీ నాయకులు మంగళవారం సన్మానం చేయడం జరిగింది .వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్నాయక్, గోపాల్ రెడ్డి, జిన్నా రఘు, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి,జీవన్ ,తదితరులు, పాల్గొన్నారు .

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోట గల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో మంగళవారం నాడు సామూహిక కుంకుమార్చన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ పాత బాలకృష్ణ గుప్తా ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్









టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

సికింద్రాబాద్ శ్రీ ముత్యాల ఆలయంవిధ్వంసం,శాంతియుతంగానిరసనవ్యక్తం చేస్తున్నహిందువు లపై పోలీసులుజరిపినలాఠీచార్జిని ఖండిస్తూమంగళవారంబాన్సువాడ పట్టణంలో హిందూ సం ఘాల ఆధ్వర్యంలో బంద్ చేపట్టడం జరిగింది. బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్ మందిరం నుండి ప్రారంభమైన హిందువుల భారీ శోభాయాత్ర అంబేద్కర్ చౌరస్తా, మెయిన్ రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుంది. అక్కడ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించి తిరిగి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం పక్కనుండి గాంధీ చౌక్, జండా గల్లి మీదుగా కొనసాగి పెద్ద హనుమాన్ మందిర్ కి చేరుకొని ముగిసింది. హిందువులు భారీ సంఖ్యలో తరలి రావడంతో పట్టణంలోని ప్రధాన వీధులు కాషాయమేయంగా మారాయి. ఈ భారీ శోభాయాత్రలో హిందువులు ప్రభుత్వానికి టెర్రరిస్టుల కార్యకలాపాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదించారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీ ముత్యాలమ్మ ఆలయం విధ్వంసం చేసిన సంఘవిద్రోహశక్తులను వెంటనే పట్టుకొని జీవిత ఖైదు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. గతంలో రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ ,దొడ్డి కొమురయ్య లను స్ఫూర్తిగా తీసుకోవాలని, రాబోయే కాలంలో హిందూ దేవాలయాలు, హిందూ దేవుళ్ళ విగ్రహాలు ధ్వంసం చేస్తే చూస్తూఊరుకోమని తిరుగుబాటు బాన్సువాడ నుండి ప్రారంభమవుతుందనిహెచ్చరించారు. సూడో సెక్యులర్ వాదులు ఇకనైనా కళ్ళు తెరిచి హిందూ బంధువులపై జరుగుతున్న అమానుష సంఘటనలపై మౌనం విడాలని కోరారు. ఉదయం నుండి రాత్రి వరకు బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. బాన్సువాడబంద్విజయవంతానికి సహకరించిన వ్యాపారస్తులకు, హిందూ సంఘాల ప్రతినిధులకు, ఈ భారీ శోభాయాత్రలో పాల్గొన్న హిందూ బంధువులందరికీ బాన్సువాడ హిందూ వాహిని శాఖ ప్రతినిధులు పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి హిందూ సంఘాల ప్రతినిధులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
23-10-2024



## వ్యవసాయ విద్యార్థులకు సమీకృత వ్యవసాయ విధానంపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జగిత్యాల, సిరిసిల్ల కళాశాలలకు చెందిన కృషి అనుభవ విద్యార్థులకు మండల వ్యవసాయ అధికారి గాదర్ల కిరణ్మయి, ఏఈవో లు ముత్యం తిరుపతి, సయిండ్ల కనకరాజు లు మండలంలోని బొక్కలగుట్టకు చెందిన ఎడ్ల రాజలింగు సమీకృత వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం సమీకృత వ్యవసాయ విదానంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు సమీకృత వ్యవసాయ విధానంలో వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైనటువంటి పాడి,చేపల పెంపకం,కోళ్ల పెంపకం,తేనెటీగల పెంపకం మొదలగు చిన్నతరహా పరిశ్రమలు చేపట్టడం జరుగుతుందని వివరించారు.ఈ విదంగా సమీకృత విధానంలో వ్యవసాయం చేయడంతో రైతుకు ఎక్కువ నికర ఆదాయంతో పాటు నష్ట భయం తగ్గుతుందని తెలిపారు.వ్యవసాయ వ్యర్థాలను పశువుల మేతకు అదే విదంగా పశువుల పేడను పంటలకు ఎరువులుగా వినియోగించుటతో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవచ్చునన్నారు. రైతులకు సమీకృత వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.తదనంతరం సారంగపల్లి గ్రామంలో నాగమల్లేశ్ కు చెందిన పొలంలో డ్రోన్ పరికరంతో పురుగు మందుల పిచికారిపై ప్రదర్శనాత్మక అవగాహన కల్పించారు.ఈ విధానంతో కేవలం పది లీటర్ల నీటిని వాడి, కేవలం ఆరు నిమిషాల్లో ఒక ఎకరా విస్తీర్ణంలో పురుగు మందులు పిచికారి చేసుకోవచ్చునని తెలిపారు.తక్కువ ఖర్చుతో,తక్కువ సమయంలో పురుగుమందుల పిచికారికి ఈ డ్రోన్ సాంకేతికత చాలా ఉపయోగ పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు నవితేజ,శ్రీచరన్, విపిన్ లు పాల్గొన్నారు.

## సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్

### కేంద్ర బొగ్గు శాఖ మంత్రి నుండి అవార్డులను అందుకున్న సింగరేణి సీఎండీ బలరామ్

### అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బొగ్గు ఉత్పత్తి కంపెనీలలో గల ప్రమాదరహిత గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతి ఏడాది అందజేస్తున్న ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల అవార్డుకు ఈసారి సింగరేణి నుంచి రామగుండం-3 ఏరియాలోని ఆర్జి ఓసి 1(ఎక్స్ టెన్షన్ ఫేజ్-2) గని, ఇల్లందు ఏరియాలోని జవహర్ ఖని ఓపెన్ కాస్ట్ గని ఎంపికయ్యాయి. సోమవారం న్యూఢిల్లీలోని స్కోప్ కన్వెన్షన్ కేంద్రంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ వేడుకలో ఈ అవార్డులను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ అధికారి రాధాకృష్ణ, రెసిడెంట్ మేనేజర్ నీరజు కుమార్ ఓజా లు అందుకున్నారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి, ఇతర ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన 380 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఈ గనుల్లో పూర్తి ప్రమాదరహితంగా ఉన్న అత్యుత్తమ గనులను ప్రతి ఏడాది కేంద్ర బొగ్గు శాఖ ఎంపిక చేస్తోంది, రక్షణను పెంపొందించడానికి, రక్షణలో పోటీతత్వాన్ని పెంపొందించుకోవడం కోసం ఈ పోటీలను కేంద్ర బొగ్గు శాఖ నిర్వహిస్తోంది. ప్రమాదరహిత గనుల్లో తిరిగి మేలైన వాటికి ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ గనుల్లో సింగరేణి సంస్థ సైతం నిలవడం సింగరేణికి రక్షణపై గల నిబద్ధతకు నిదర్శనం. గత ఏడాది నిర్వహించిన పోటీల్లో సింగరేణి రెండు భూగర్భ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించగా, ఈ ఏడాది రెండు ఓపెన్ కాస్ట్ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. గని అధికారులు రక్షణపై తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు, రక్షణపై వచ్చిన సూచనల అమలుతో పాటు కార్మికులను చైతన్య పరుస్తున్న నేపథ్యంలో ఈ గనుల్లో ప్రమాదాల సంఖ్య దాదాపు శూన్యం స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఈ గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాయి. ఈ కార్యక్రమం లో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్తా, అడిషనల్ కార్యదర్శులు విస్మిత తేజ్, రూపిందర్ బ్రార్, డిడిజి సంతోష్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం సింగరేణికి చెందిన రెండు ఓపెన్ కాస్ట్ గనులకు 5 స్టార్ రేటింగ్ అవార్డులు రావడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. ఇదే తరహాలో అన్ని ఓపెన్ కాస్టు గనులు, భూగర్భ గనులు ప్రమాదరహితంగా పనిచేస్తూ, దేశవ్యాప్తంగా అత్యుత్తమ గనులుగా నిలవాలని, వచ్చే ఏడాది మరిన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సింగరేణికి చెందిన రెండు గనులు రక్షణలో ఫైవ్ స్టార్ రేటింగ్ పొందడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు. ఉత్పత్తితోపాటు రక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న గనులను, ఇతర గనులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉత్పాదకత పెంచుతూ, సింగరేణికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.

## మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి



జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు ఈద లింగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు అక్టోబర్ 25 నుండి నవంబర్ 30 వరకు నిర్వహించనున్న మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడూ ఈద లింగయ్య కోరారు. మంగళవారం మండలంలోని బొక్కలగుట్ట,పులిమడుగు , అందుగులపేట గ్రామ పంచాయతీలలో మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత ఆగస్టులో ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పు అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలి పెట్టని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువని అశాస్త్రీయ అసంబద్ధ లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను ఒకవర్గం వారు బ్లాక్ మెయిల్ చేస్తూ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తుందని ఆయన మండి పడ్డారు.దేశంలోని మనువాదులు అందరు కలిసి దళితులను విభజించాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఆగస్టు 1, 2024 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. మండలంలోని మాల సోదరులు అక్టోబర్ 25 నుండి చేపట్టనున్న మహా పాదయాత్రను అధిక సంఖ్యలో మాలలు,అనుబంధ కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కార్యదర్శి భోగే రాజన్న, కోశాధికారి కల్లు శంకర్, నాయకులు నీలం శ్రీనివాస్, మేద రాజన్న,సుధమల్ల అజయ్,వేముల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గంలోని రైల్వే సమస్యలు పరిష్కరించండి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెలకొన్న రైల్వే సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి కోరారు. నియోజకవర్గంలోని రైల్వే సమస్యలపై మంగళవారం ఆయన సికింద్రాబాద్ లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రేచిని రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ వంతెన నిర్మాణం, పొడిగింపు, సింగరేణి రామగిరి రైల్ హాల్టింగ్ సౌకర్యం, మౌలిక సదుపాయాల కల్పన గురించి చర్చించారు. సమస్యలపై రైల్వే జిఎం సానుకూలంగా స్పందిస్తూ, డిఈ వామన్ మూర్తి, డిజిఎం విశాల్ తదితర అధికారులతో మాట్లాడి, సంబంధిత పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, తాండూర్ మండల కాంగ్రెస్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి, గట్టు మురళీధర్, సాలిగామా బానయ్య లు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా, విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 400 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లోని సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంగళవారం పట్టణ అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పోలీసు వాహనాన్ని చూసి పారిపోగా, వారిని పోలీసులు వెంబడించి పట్టుకొని, తనిఖీ చేయడంతో వారి వద్ద నిషేధిత గంజాయి లభ్యమయ్యింది. పోలీసుల విచారణలో వారు పట్టణంలోని బురద గూడెం గ్రామానికి చెందిన మక్కల గంగాధర్, బండారి వరుణ్, బండారి మధుసూదన్ లుగా తెలిపారు. వారి వద్ద నుండి 12,500 రూపాయల విలువ గల 400 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని, వారిపై ఎన్డిపిఎస్ చట్టప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మక్కల గంగాధర్ పై ఇదివరకే పట్టణ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు, బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీన పరచుకోవడంలో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్ లు మల్లేష్, శ్రీనివాస్ లను బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా సత్ప్రవర్తన కలిగి, బంగారు భవిత కోసం శ్రమించాలని సూచించారు. సంఘవిద్రోహ చర్యలపై, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేక పనులు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించది లేదని, చట్టపరంగ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కరాటే పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఇటీవల జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ జోనల్ లెవెల్ కరాటే ఎంపిక పోటీల్లో పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థి మంచి ప్రతిభ కనబరిచి, ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చెవుల సనిత్ 68వ జోనల్ స్థాయి కరాటే పోటీల్లో 62కేజీల అండర్-17 బాలుర విభాగంలో పాల్గొని, ప్రథమ బహుమతి సాధించి, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే కరాటే పోటీలకు ఎంపికైయ్యాడరని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సనిత్, కోచ్ రంగు శ్రీనివాస్ లను పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## పదవి విరమణ పొందబోయే అధికారికి ఘన సన్మానం


టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



సింగరేణి కార్పొరేట్ సర్వే జిఎం గా విధులు నిర్వహిస్తూ, అక్టోబర్ 31న పదవీ విరమణ పొందుతున్న కార్పొరేట్ సర్వే జిఎం ఎండి జైనుల్లబద్దీన్ ను మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జైనుల్లబద్దీన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణికి జైనుల్లబద్దీన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## పోలీసులు లేని వ్యవస్థను ఊహించలేం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



సమాజంలో పోలీసులు లేని వ్యవస్థను ఊహించలేమని, వారి సేవలకు విలువ కట్టలేమని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది డాక్టరేట్ రాజలింగు మోతె తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సలాం.. పోలీస్ అను వాల్ స్టిక్కర్ ను జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ఏరియాలో మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబాన్ని, పండగలను సైతం త్యదించి, ప్రజల కోసం పనిచేసే పోలీసుల సేవలు అనిర్వచనీయమన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినప్పుడు, ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా వెనకడుగు వేయని ధీరులు పోలీసులని కొనియాడారు. ప్రజల రక్షణ కోసం పనిచేస్తూ విధి నిర్వహణలో ఎందరో అమరులైన సంఘటనలు ఉన్నాయని, సమాజంలో శాంతిభద్రతలను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారన్నారు. ప్రజల మానప్రాణాలను కాపాడడంలో వారి సేవలు అభినందనీయమని తెలిపారు. వారి త్యాగఫలమే, ప్రజల సంతోష జీవనమని, ప్రజాస్వామ్యం, సమాజ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడి ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బాబురావు, క్రాంతి కుమార్, లవ కుమార్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుని మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలోని రెండవ జోన్ కు చెందిన జి సత్య అన్వేష్ (21) సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మల్లేష్ లు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల పట్టణంలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న సత్య అన్వేష్ సోమవారం ఇంట్లో స్నానం చేసి, టవల్ దండెం పై ఆరు వేస్తున్న క్రమంలో విద్యుత్ ఘాతకానికి గురయ్యాడు. గమనించిన అన్వేష్ కుటుంబ సభ్యులు అతనిని పట్టణంలోని సింగరేణి కేకే డిస్పెన్సరి కి అనంతరం మెరుగైన వైద్యం కోసం రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అన్వేష్ మృతి చెందాడు. ఈ మేరకు మృతుని తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మెరుపు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
23-10-2024


# కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదు...

**వేలకోట్లతో కూకట్పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నాం.. ఎమ్మెల్యే కృష్ణా రావు**

**రాబోయే రోజుల్లో మళ్ళీ తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో కూకట్పల్లి డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని ..వేలకోట్ల రూపాయలతో కూకట్పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో మళ్ళీ తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని.. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగెత్తిపోయారని తెలిపారు.. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంతోష్, జనరల్ సెక్రటరీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు త్వరలో పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)..

2018లో టెక్నికల్, ఫెనాన్షియల్ బిడ్డింగ్, అర్హతల ఆధారంగా రూ.116 కోట్లకు ఐఎల్‌ఎఫ్ఎస్ అనే కంపెనీకి ధరణి పోర్టల్ డిజైన్ డెవలప్‌మెంట్‌ను అప్పటి ప్రభుత్వం అప్పగించింది. ఆ కంపెనీ దివాళా తీయడంతో తర్వాత టెర్రాసిస్‌గా అనంతరం, ఫాల్కాన్ ఇన్వెస్టెమెంట్ కంపెనీగా మారింది. ధరణి టెండర్ దక్కించుకున్న కంపెనీ తమ వాటాలను దాదాపు రూ.1200 కోట్లకు అమ్ముకోవటం అప్పట్లో సంచలనం కలిగించింది. గత సర్కార్ ఎంతో ఆర్భాటంగా తెచ్చిన ధరణితో భూసమస్యలు తగ్గకపోగా మరింతగా పెరిగాయి. ఈ పోర్టల్ అమల్లోకి రాకముందు 75 రకాల భూ సమస్యలుంటే, వచ్చాక ఆ సమస్యల సంఖ్య 130కి పెరిగింది. ఈ నేపథ్యంలో గత డిసెంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ భూ సమస్యల పరిష్కారం కోసం మార్చిలో ధరణి కమిటీని ఏర్పాటు చేసింది. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ సిఫారసుల మేరకు సర్కార్ మంగళవారం ధరణి పోర్టల్‌ను ఎన్ఐసీకి అప్పగించింది.

**25న టెర్రాస్, ఎన్ఐసీతో సమావేశం**

ధరణి పోర్టల్‌ను ఎన్ఐసీకి అప్పగించేందుకు సాంకేతికంగా చేపట్టాల్సిన చర్యల కోసం ఆయా సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ అదనపు కార్యదర్శి టి.శేఖర్ మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. హైదరాబాద్‌లోని సచివాల యంలో ఏర్పాటు చేసే సమన్వయ మీటింగ్‌కు ఎన్ఐసీతో పాటు తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్, టెర్రాస్‌లు హాజరు కావాలని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

**త్వరలో ధరణి సమస్యలకు పరిష్కారం : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




త్వరలో ధరణి సమస్యలు పరిష్కారం కానున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు విదేశీ సంస్థ టెర్రాసిస్ చేతిలో ఉన్న నిర్వహణా బాధ్యతను స్వదేశీ సంస్థ ఎన్ఐసీకి అప్పగించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు ఎలాంటి ముందు చూపు లేకుండా హడావుడిగా తీసుకువచ్చిన పోర్టల్ వల్ల తెలంగాణ రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొందని ఆరోపించారు. అప్పట్లో లక్షలాది రైతులకు చెందిన కోట్లాది ఎకరాల వ్యవసాయ భూములను ఏకపక్షంగా విదేశీ కంపెనీలకు అప్పగించారని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల ప్రణాళికలో చెప్పినట్టుగా ధరణిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

# విలువైన సింగరేణి భూములను కాపాడండి



**సింగరేణి భూముల చుట్టూ కంచె నిర్మించాలి**

**సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణికి సంబంధించిన విలువైన భూములను కబ్జాదారుల నుండి కాపాడుకొని, సింగరేణికి చెందిన ఖాళీ స్థలాల చుట్టూ కంచే నిర్మించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రామకృష్ణాపూర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద కల యూనియన్ కార్యాలయం పక్కన ఉన్న సింగరేణి స్థలంపై పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ భర్త గత రెండు, మూడు సంవత్సరాలుగా కన్నేసి, గతంలోనూ కబ్జా కొరకు స్థంబాలు పాతారని, దీనిని గ్రహించిన సింగరేణి యాజమాన్యం వెంటనే స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగిందన్నారు.తాజాగా మరల ఖాళీ స్థలంలో చుట్టుపక్కల ప్రజలు, కార్మికులు అడుగుతున్నారని సాకుగా చూపుతూ, రోడ్డు వేయిస్తామని చెబుతూ, పెద్ద చెట్లను కూల్చివేయడంతో అవి కంపెనీకి చెందిన సెప్టిక్ ట్యాంక్ పై పగిలి ధ్వంసం అయ్యాయని, దీని మూలంగా కార్మిక కుటుంబాలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఖాళీ స్థలం, యూనియన్ కార్యాలయం పక్కన ఉండడంతో యూనియన్ పై బురదజల్లేలా మాట్లాడడం సరైంది కాదని ఆయన మండి పడ్డారు. గతంలో ఒక యూనియన్ కు మద్దతుగా ప్రచారం చేసిన సంగతి గుర్తుంచుకోవాలని, ఒక సిద్ధాంతం అనేది లేకుండా గెలిచిన పార్టీలలో తిరుగుతూ, కార్మిక సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన సూచించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఖాళీ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసి, సింగరేణి స్థలాలను పరిరక్షించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు వి ఐలయ్య, ఆర్గనైజర్ ఎన్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ మద్యంను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గతంలో జరిగిన ఎన్నికల సమయంలో బెల్ట్ షాపుల వద్ద సారాయి అమ్ముతున్న వారి వద్ద పట్టుబడిన బీర్లు, విస్కీ, మరియు సారాయి,సీసాలను పట్టుకుని, అమ్మిన వారిపై కేసు నమోదు చేయనైనది. వారి వద్ద పట్టుకున్న మద్యం సీసాలను నల్గొండ జిల్లా ప్రోహిభిషన్ మరియు ఎక్సైజ్ కమిషన్ ఆదేశాల మేరకు ఈరోజు అనగా తేదీ 22- 10 -2024 నా తుంగతుర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నిర్మల సమక్షంలో శ్రీను గారు తుంగతుర్తి ఎస్ఐ ఆర్ క్రాంతి కుమార్, సిబ్బంది సమక్షంలో 16 కేసులకు సంబంధించిన సుమారు 800 లీటర్ల బీరు, 150 లీటర్ల విస్కీ, మరియు సుమారు 10 లీటర్ల సారాయిని పై వారి ఆధ్వర్యంలో ధ్వంసం చేయడమైనది.

# పోలీసు అమరవీరులకు నివాళులు

**రక్తదానం చేసిన పట్వారీ శశిధర్ టీమ్ సభ్యులు**

**అభినందించిన కమీషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పోలీసు అమరవీరులకు నివాళు లు అరిపిస్తూ గచ్చిబౌలి కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ టీమ్ సభ్యులు రక్తదానం చేశారు. మంగళవారం కమీషనర్ అవినాష్ మహంతి ఐపీ ఎస్ ,పిలుపు మేరకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై రాజేష్, ఎస్సైశంకర్ లతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేయడం గొప్ప విషయమని, యువత ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని, కమిషనర్ వారిని అభినందించారు.

# పొరుగు రాష్ట్రాల ధాన్యం మండలంలోకి రాకుండా అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



వానాకాలం దాన్యం కొనుగోలు లో భాగంగా పక్క రాష్ట్రం నుంచి మండల కేంద్రంలోకి ధాన్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులు వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో సరిహద్దు చెక్పోస్ట్ ను మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, స్థానిక ఎస్ ఐ కే మధుబాబు తో కలిసి సివిల్ సప్లై అధికారులు రామచందర్ సందర్శించారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున ఇతర రాష్ట్రం నుంచి మండల కేంద్రంలోకి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున చెక్పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు వెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్, ఏఈఓ రజిత, పాల్గొన్నారు

# ఘనంగా మారుబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని, ఉన్నత పదవులు రావాలని, పేద ప్రజలకు సేవ చేయాలని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడాలని, బీసీల కోసం కృషి చేయాలని, కోరుతూ మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీన, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బిసి ఐక్యవేదిక సంఘాల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, యువజన నాయకులు రాజు, లవణాచారి, శేరిలింగంపల్లి అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి అనిల్ కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేరళకు వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు వెళ్లారు. వయనాడ్ ఉప ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఉదయం ఆ పార్టీ కీలక నేత ప్రియాంక గాంధీ ఎంపిగా నామినేషన్ దాఖలు చేయబోతున్నారు. ఈ క్రమంలోనే ఆమె నామినేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి కూడా పాల్గొననున్నారు. అయితే, గత లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ తో సహా రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీ చేసి రెండు చోట్ల అఖండ విజయం సాధించారు. దీంతో ఆయన రాయ్‌బరేలీ నుంచి ఎంపిగా కొనసాగాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో వయనాడ్ ఎంపి స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే, వయనాడ్ ఉప ఎన్నిక గెలుపును కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ స్థానానికి కాపాడుకునే విషయంలో పార్టీ అగ్ర నాయకత్వం అక్కడి నుంచి ప్రియాంక గాంధీని బరిలోకి దింపాలని నిర్ణయం తీసుకుంది. గాంధీ కుటుంబానికి అక్కడ ఉన్న ఆదరణ, చరిష్మా ప్రియాంక గెలుపును మరింత సులువు చేస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. 2019లో కాంగ్రెస్ కంచుకోటగా పేరున్న అమేథీలో రాహుల్ గాంధీ ఓడిపోయారు.

# ఎల్లమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు..

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కైతలపూర్ లోని ఎల్లమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ప్రభాకర్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్ టి యూ లో హెచ్ ఆల్ ఇండియా క్రాస్ కంట్రీ పురుషుల జట్టు ఎంపిక

**ఈ సెలక్షన్స్ ను సెక్రటరీ ప్రొఫెసర్ యన్ దిలీప్ ఫీజికల్ డైరెక్టర్ డా. నల్లగొండ అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జేఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీ లో క్రాస్ కంట్రీ పురుషుల జట్టు ఎంపిక నిర్వహించారు. ఈ సెలక్షన్స్ ను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ యన్ దిలీప్ ఫీజికల్ డైరెక్టర్ డా. నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు మంగళూరు యూనివర్సిటీలో ఆల్ ఇండియా చాంపియన్ షిప్ లో పాల్గొంటారని, ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఎంపికైన జట్టు నవంబర్ 19వ న జరిగే ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ లో, పాల్గొంటారు. ఎలక్షన్స్‌లో వివిధ కళాశాల ఫిసికల్ డైరెక్టర్స్, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
23-10-2024



# యాంటీ డ్రగ్స్‌పై వ్యాసరచన పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు తిరుమలగిరి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండి తమవంతుగా తోటి యువకులు విద్యార్థులను చైతన్యం చేయాలని కోరారు. గ్రామాలలో తమ తల్లిదండ్రులతో పాటు స్నేహితులకు డ్రగ్స్ తో పాటు గంజాయి గుట్కా లాంటివి తినకుండా వారికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపీడీవో రమాదేవి

## పాల్గొన్న ఎంఈఓ దామాల పుల్లయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ ఆర్ రమాదేవి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యతో కలిసి మంగళవారం విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క హాజరు నమోదు శాతం, మధ్యాహ్న భోజన పథకం యొక్క పనితీరు,పాఠశాల యొక్క మౌలిక వసతులు సదుపాయాలు కల్పన గురించి ఉపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ విద్యార్థుల యొక్క ప్రగతిని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మలత పాల్గొన్నారు.

# హడలెత్తించిన జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..!

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మిక తనిఖీలు అధికారులను హడలెత్తించాయి. మండల పరిధిలోని తిమ్మాపురం అర్వపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తాసిల్దార్ కార్యాలయాన్ని అంగన్వాడీ సెంటర్లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా పరిషత్ హై స్కూల్ నందు హాజరు పట్టికను పరిశీలించి మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు చేస్తున్న వంటలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి టాక్స్ వసూలు రిజిస్టర్ను సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఉద్యోగులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, వైద్య పరీక్షలు సకాలంలో చేయాలని ఆదేశాలు జారీ చేశారు.రైతులకు,ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని,శుభ్రత పాటించాలని,క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,





హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు



చేయాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జె.శ్రీనివాసులు, ఎంపీడీ వో పవన్ కుమార్,మండల వ్యవసాయ అధికారి గణేష్, వైద్యాధికారి నగేష్ నాయక్, ఏఈఓ మహేష్, శోభారాణి, సత్యం, పంచాయతీ కార్యదర్శులు నాగయ్య, అంగన్వాడీ టీచర్లు వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# మీకో దండం.. మీ పార్టీకో దండం

(మొదటి పేజీ తరువాయి)..

అనుచరులతో కలిసి రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. హత్యకు పాల్పడిన నిందితుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న గంగారెడ్డిని హత్య చేయడమంటే.. తనను హత్య చేసిన దాంతో సమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఇక పార్టీని, కార్యకర్తలను ఏ విధంగా కాపాడుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. 'మీకు.. మీ కాంగ్రెస్ పార్టీకో దండం.. ఇకనైనా మమ్మల్ని బతకనియ్యండి' అంటూ సొంత పార్టీపై ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఇంత కాలం మానసిక అవమానాలకు గురవుతున్నా తట్టుకున్నామని, ఇప్పుడు భౌతికంగా దాడులు చేసి చంపుతున్నారని, ఎందుకు భరించాలని, ఓ స్వచ్ఛంద సంస్థ పెట్టుకొనైనా ప్రజలకు సేవ చేస్తానంటూ ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌తో జీవన్ రెడ్డి తన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగాలంటూ తనకు ఫోన్ చేసిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై అసహనం వ్యక్తం చేశారు. 'పార్టీలో ఎందుకు కొనసాగాలి.. దయచేసి తనను క్షమించాలి. తాను పార్టీలో ఉండలేను' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ వైపు మహేష్ గౌడ్ మాట్లాడుతుండగానే ఫోన్ కట్ చేశారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జిల్లా ఎస్పీతో మాట్లాడి నిందితులను త్వరగా పట్టు కోవాలని కఠినంగా శిక్షించాలని కోరారు. కాగా, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపై నిరసన చేపట్టడంతో పట్టణంలో భారీగా ట్రాఫిక్ జామైంది. దాంతో పోలీసులు ట్రాఫిక్‌ను బైపాస్ రోడ్డు గుండా మళ్ళించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామంతో పాటు జగిత్యాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# కాంగ్రెస్‌లో రాజకీయ చిచ్చురేపనున్న ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీ

(మొదటి పేజీ తరువాయి)..

నిర్మించవచ్చునని, ఈ విషయాలను యాజమాన్యం సిద్ధం చేసిన ప్రాజెక్ట్ రిపోర్ట్ లో గానీ పబ్లిక్ హియరింగ్ ప్రకటించిన ప్రకటనలో సూచించకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా గత రెండున్నర సంవత్సరాల క్రితం నుండి ఆదాని లాజిస్టిక్స్ పార్క్, డ్రై పోర్ట్ ఏర్పాటు కోసం నాగపూర్ చెందిన ఒక వ్యక్తి సుమారు 365 ఎకరాల పంట పొలాల భూములను కొనుగోలు చేశారు.

కాలుష్య నియంత్రణ మండలి జారీచేసిన ప్రక్రియలో మాత్రం ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆదాని గ్రూప్ చెందిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్లు అందుకు అనుగుణంగా రామన్నపెట్ మండల కేంద్రంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అధికారులు చేపడుతున్నారు.

అయితే రామన్నపేట మండలం, వలిగొండ మండలం చిట్యాల నార్కట్ పల్లి చౌటుప్పల రామన్నపేట కొమ్మాయిగూడెం సిరిపురం పెద్దకాపర్తి ఎల్లంకి బోగారం నేర్నిమల జనంపల్లి తుమ్మల గూడెం ముని పంపుల పల్లివాడ లక్ష్మాపురం ఎన్నారం శివనేనిగూడెం కక్కిరేణి చిట్యాల ఉత్తటూరు గ్రామాల ప్రజలు బుధవారం జిల్లా అధికారులు చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొని వారి అభిప్రాయాలు స్వేచ్ఛగా ప్రకటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి, కాగా కంపెనీ యాజమాన్యం సిద్ధం చేసిన ప్రాజెక్ట్ రిపోర్ట్ లో, నోటిఫికేషన్ లో వెలవరించిన అంశాలపై ప్రజలు వెలువరించే సలహాలు సూచనలను స్వీకరిస్తారా లేదా అన్న విషయంపై ప్రజల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొని ఉన్నది..ఒకవేళ 1400 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ ఫ్యాక్టరీ నుండి వెలువడే వ్యర్థ రసాయనాలతో పాటు, బొగ్గు దూలి, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ నైట్రోజన్ ఆక్సైడ్ జిప్ స్లాగ్,క్లై, వంటి ప్రాణాంతక రసాయనాలు భూగర్భ జలాలను కలుషితం చేసే ప్రమాదం పొంచి ఉంది. అంతేగాక ఈ సిమెంట్ కంపెనీకి లక్ష లీటర్ల నీరు కావాల్సి ఉంటుంది. అయితే రామన్నపేట మండలం స్వాతం ప్రియం నాటినుండి ఫ్లోరైడ్ పీడత ప్రాంతం కావడం, గొట్టపుబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న అన్నదాతలకు సాగునీరు అందించేందుకుగాను 2006 లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నదాతలకు సాగునీరు అందించేందుకు 146 కోట్ల రూపాయలతో బునాదిగాని కాలువ, పిల్లాయి పెల్లి కాలువ ధర్మారెడ్డి కాల్వ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. తదనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మూసి కాలువల నిర్మాణం కోసం కొన్ని నిధులు మంజూరు చేసిన విషయం తెలిసింది. ముఖ్యంగా ధర్మారెడ్డి కాల్వ ద్వారా ప్రవహించే మూసి నీరు గోకారం చెరువు నింపుతూ ఆసిఫ్ నహర్ కాలువగుండ ప్రవహిస్తూ పోచేపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి నుండి నార్కట్ పల్లి మండలం వరకు ప్రవహిస్తుంది ఈ ప్రాజెక్టుల కింద కలిగి ఉన్న 17వేల, ఎకరాల పంటలకు విషతుల్యం కలిగిన మూసి నీరే శరణ్యం. అయితే ఆదాని గ్రూప్ చెందిన అంబుజ సిమెంట్ ఫ్యాక్టరీకి కావాల్సిన నీటి లభ్యత కోసం ధర్మారెడ్డి కాల్వ ద్వారా నీరందించేందుకు 55




క్యూసెక్కుల నీటి లభ్యత నుండి 355 క్యూసెక్కుల నీటిని విస్తరింప చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఆదాని కి చెందిన అంబుజా సిమెంట్ కంపెనీకి ధర్మారెడ్డి కాలువద్వా ర ప్రవహించే మూసి నీరే శరణ్య కావటం విశేషం. ఇదిలా ఉండగా కొన్ని దశాబ్ద కాలం నుండి చిట్యాల, భువనగిరి, ప్రజ్ఞాపూర్, ఆర్ అండ్ బి రోడ్డును నాలుగు లైన్లుగా నిర్మాణం చేయాల్సి ఉండే, అయితే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పుణ్యమా అంటూ చిట్యాల నుండి భువనగిరి వరకు నాలుగు లైన్ల రోడ్డు, అదేవిధంగా పెద్ద కాపర్తి, తుమ్మలగూడెం రామన్నపేట మీదుగా భువనగిరి వరకు 100 అడుగుల రోడ్డువిస్తీర్ణ తో నాలుగు లైన్ల ఆర్ అండ్ బి రోడ్డును త్వరలో నిర్మించనున్నారు.ఇదిలా ఉండగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఫ్యాక్టరీ చట్టం 1948 ప్రకారం జనావాసాల నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఫ్యాక్టరీని, నిర్మించాల్సి ఉంది. కానీ మల్టీ నేషనల్ కంపెనీ యాజమాన్యం రామన్నపేటకు కేవలం 500 మీటర్ల దూరంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని పర్యావరణ పరిరక్షకులు ఆరోపిస్తున్నారు.

ఇదిలా ఉండగా దేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి రామన్నపేట నియోజకవర్గం నియోజకవర్గ కేంద్రంగా ఉండేది. డి లిమిటేషన్ కారణంగా ఈ నియోజకవర్గ నకిరేకల్ ఆలేరు భువనగిరి నియోజకవవర్గాలలో కొన్ని గ్రామాలు కలవడం, రామన్నపేట నియోజకవర్గంలో బలమైన రాజకీయ నాయకుడు ఉండకపోవడంతో రామన్నపేట నియోజకవర్గ కాకావికలమైంది. అంతేగాక ఏ పని కావాలన్నా పక్క నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ప్రతి విషయం చెప్పుకోవాల్సి వస్తుందని ఈ ప్రాంత ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు.

అంతేగాక కమ్యూనిస్టు ఉద్యమాలకు పురిటిగడ్డైన రామన్నపేట నియోజకవర్గం లో ప్రజాదరణ కలిగివున్న బలమైన నాయకుడు ఉండకపోవడంతో అభివృద్ధి చెందక ఎక్కడ పడేసిన గొంగడి అక్కడనే ఉండిపోయింది. ఇప్పటికే మూసి పారి వాహక ప్రాంతం ఫ్లోరైడ్ కలిగిన విషతుల్యం కలుషిత నీరు తో భూగర్భ జలాలు కలుషితమైన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో మైనర్ పిల్లలు వివిధ రకాల రోగాలకు గురవుతున్నారు, వారి జీవితాలు ప్రశ్నార్థకం మారుతున్నాయి. ఈ ఈ నేపథ్యంలో రామన్నపేటలో నెలకొల్పబోయే సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే చిలుమర్తి లింగయ్య, పర్యావరణ వాలంటీర్లు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు కార్యకర్తలు రాజకీయ పార్టీల నాయకులు, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం కోసం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామన్నారు. అంతేగాక సిమెంట్ ఫ్యాక్టరీ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంత ప్రజల హక్కుల సాధన కోసం ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కలిగిన రామన్నపేట, పరిసర ప్రాంతాల అన్నదాతలు, బుధవారం నిర్వహించే సమావేశంలో పాల్గొని నిక్కచ్చిగా వారి వారి అభి సంబంధిత అధికారుల ముందు తెలిపినట్లైతే ప్రభుత్వ అధికారులు, సిమెంట్ కంపెనీ యాజమాన్యం పునర్ ఆలోచించే ఆస్కారం ఉందని పర్యావరణ వేత్తలు ఆలోచిస్తున్నారు. అంతేగాక దేశమంతా అభివృద్ధి చెందిన రామన్నపేట నియోజకవర్గం మాత్రం అభివృద్ధిపరిచేందుకు చొరవ తీసుకోక పోవడంతో రామన్నపేట నాయకత్వం లేని రామన్నపేటగా మిగిలిపోయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ప్రతి నాయకులు, కార్యకర్తలు స్పందించి, అంబుజా సిమెంట్ కంపెకి ప్రకటించిన ప్రాజెక్టు రిపోర్ట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జారీచేసిన ప్రకటనలో పేర్కొన్న విషయాలను గుర్తించి, కంపెనీ యాజమాన్యాన్ని, సమావేశానికి వచ్చిన అధికారులను నిలదీయాలని రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.


# చెవిటి వెంకన్న యాదవ్‌కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌కు రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని జాతియ యాదవ హక్కుల పోరాట సమితి నాగారం మండల అధ్యక్షులు బట్టు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆయన గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో అంకిత భావంతో పని చేసి పార్టీకి ఎనలేని సేవలను అందించినారుని కొనియాడారు. పార్టీలో సుదీర్ఘంగా కొనసాగుతున్న ఆయనకి కార్పొరేషన్ పదవిని ఇవ్వకపోవడం అనేది యాదవులందరికీ తీవ్ర అన్యాయం చేసినట్లే అని అన్నారు.

# బంగాళాఖాతంలో దానా తుపాన్



హైదరాబాద్ : తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బుధవారం నాటికి తుఫానుగా మారనుంది. కాగా ఈ తుఫానుకు ఐఎండీ దానా గా నామకరణం చేసింది. దానా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే తెలంగాణలో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశముందని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని తెలిపింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైద్రాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. 23న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. సోమవారం తూర్పు- మధ్య బంగాళాఖాతం పరిసర ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో కొనసాగిన అల్పపీడనం తూర్పు- మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ప్రస్ఫుటమైన అల్పపీడనంగా ఏర్పడిందని వెల్లడించింది. ఇది పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయం ఐదున్నర గంటలకు అదే ప్రాంతంలో వాయుగుండంగా ఏర్పడినట్లు పేర్కొంది. ఇది పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి అటు తరువాత ఇది ఈ నెల 23న తూర్పు- మధ్య బంగాళాఖాతంలో తుఫాన్‌గా ఏర్పడే అవకాశం ఉన్నట్లు చెప్పింది. ఇది వాయువ్య దిశగా కదులుతూ ఈ నెల 24న ఉదయానికి తీవ్ర తుఫాన్‌గా ఉద్ధృతి చెంది ఒడిశా పశ్చిమ బెంగాల్ తీరాన్ని 24వ తేది రాత్రి లేదా 25న ఉదయం పూరి, సాగర్ ఐలండ్స్ మధ్య దాటే అవకాశం ఉం దని తెలిపింది. దీని ప్రభావం తెలంగాణపై ఉండే అవకాశం లేదని తెలిపింది.